# ఎన్నెన్నో ఆత్మహత్యలు





## నల దీపావళి కథల పోటీలో మొదటి బహుమతి పొందినది

**పి. శ్రీనివాసశాస్త్రి**

వంటింట్లో చాపమీద మేను వాల్చిన మందరమ్మకి ఎప్పుడు కునుకు పట్టిందోగాని, ఆవిడ లేచేసరికి నేలంతా తడితడిగా ఉంది. ఈదురుగాలికి కిటికీ రెక్కలు కొట్టుకుంటున్నాయి. లోపలికి వాన జల్లు పడుతూంది.

మందరమ్మ నిద్రావస్థలో అయోమయంగా చుట్టూ చూసి బైట హోరున వాన పడుతూందని అర్థం చేసుకొని, లేచి కిటికీ తలుపు మూసి వచ్చింది. టీ కావాలని బుద్ధి పుట్టి, పీటని స్టవ్ దగ్గిరికి లాక్కొని అగ్గిపెట్టె కోసం వెతికింది.

స్టవ్ పక్కనే నేలమీద నీళ్ళలో పడి ఉంది అగ్గిపెట్టె. అగ్గిపెట్టె మీద పొడిగా ఉన్న చోట పుల్లగీయ బోయింది మందరమ్మ. అగ్గిపుల్లలు నెంబుకుని వెలగం అని మొండికేశాయి. మందరమ్మని ఒక్కసారిగా నిస్సత్తువ ముంచెత్తింది.

వానలో తడిసిన అగ్గిపెట్టె వెలగక పోతే ఎవరిని కోప్పడాలి? వాననా? అగ్గి పెట్టెనా? నిప్పునా? నీరునా? ఎవర్ని? ఎవర్ని కోప్పడాలి? మందరమ్మకి కోపం అయితే వచ్చింది కాని, ఎవర్ని కోప్పడాలో తెలియలేదు.


ఆ కోపంలో, నీరసంలో, నిస్సత్తువలో వెలగని స్టవ్ ముందు కాలు విరిగిన పీట మీద మందరమ్మ దిక్కులు మరిచి పోయిన దానిలా కాస్సేపు కూర్చుంది.

ఎండ, గాలి, వాన—ఏది పడితే అది యథేచ్ఛగా ఇంట్లోకి జొరబడి పోయే విధంగా ఇల్లు కట్టినందుకు ఇంటాయన మీద ఆవిడకు కోపం వచ్చింది.

సంపాదించుకొనే రోజుల్లో వెనకా ముందూ చూడకుండా జేబులతో సంపాదించిన దాన్ని దోసిళ్ళతో ఖర్చుపెట్టినందుకు మృత్యుంజయ రావుగారి మీద ఆవిడకు కోపం వచ్చింది.

మృత్యుంజయ రావుగా రంటే ఎవరో కాదు. మందరమ్మని పాణిగ్రహణం చేసిన వ్యక్తి. అప్పు డాయన పాతికేళ్ళ ప్రాయంలో ఉన్న రైల్వే ఎల్. డి. సి. మృత్యుంజయ్. అప్పు డాయన అందరిలా స్వాతంత్ర్యంకోసం కలలు గన్న వ్యక్తి. రాబోయే స్వాతంత్ర్యాన్ని తలచుకొని హాయిగా గుండె నిండా ఊపిరి పీల్చుకొన్న వ్యక్తి. స్వాతంత్ర్యం రావడం జరిగినా, అనుకున్న పెద్ద మార్పేదీ మాత్రం రాలేదని ఆయనకు తోచింది. స్వాతంత్ర్యం ముందు దేశం గురించి, ప్రపంచం గురించీ ఆందోళన చెందిన ఆతను స్వాతంత్ర్యం తర్వాత తనగురించి, కుటుంబ క్షేమం గురించీ కలత చెందాడు. అలా కలతలు, కష్టాలు, కన్నీళ్ళతోనే ఏళ్ళు గడిచిపోయాయి. ఇప్పు డాయన అరవయ్యేళ్ళ "రిటైర్డ్ రైల్వే హెడ్ క్లర్క్ మృత్యుంజయరావుగారు".

ఆరుదేళ్ళ క్రితం ఆయన రిటై రయినప్పుడు జీవికకోసం అగ్గిపెట్టె




పరిశ్రమ ఒకటి పెట్టారు. ఆ అగ్గి పెట్టెల పరిశ్రమ వల్ల ఉన్న రెండెకరాల ఆస్తికీ అగ్గి పెట్టేసి నట్లయింది తప్ప మరేం కాలేదు.

ఆ కుటీర పరిశ్రమల వల్ల ఉన్న కుటీరం, ప్రావిడెంట్ ఫండ్ డబ్బూ కూడా పోయి కేవలం శ్రమే మిగిలింది. ఆయన తయారుచేసిన అగ్గిపెట్టెలు వెంబుకోకుండానే వెలిగేవికావు మరి.

ప్రస్తుతం సుంధరమ్మలో అగ్గి పెట్టె వెలగక పోవడంతో ప్రారంభమైన విసుగు పెరిగి పెరిగి, తమ బ్రతుకుల్ని ఆలా వీథిలో కీడ్చిన అగ్గిపెట్టెల పరిశ్రమ మీదా, ప్రావిడెంట్ ఫండ్ డబ్బుతో కనీసం పెద్ద కూతురి పెళ్ళయినా చేయకుండా బిజినెస్‌లోకి దిగిన మృత్యుంజయరావుగారి మీదా, చివరి కీ పెద్ద వయసులో కూతురు టైపిస్టుగా పని చేసి తెస్తున్న రెండు వందల ఏభై రూపాయల జీతం పైన ఆధారపడి బ్రతకవలసి వస్తున్న తమ దుస్థితి మీదా కోపం కలిగింది. అయితే అది ఎంతో సేపు నిలవలేదు. ఆ కోపం దుఃఖంగా మారడానికి ఎంతోసేపు పట్టలేదు.

ఆ రోజు వంటచేయడానికి స్టవ్వూ, గిన్నెలూ, తడిసి పోయిన అగ్గిపెట్టె తప్ప ఇంట్లో బియ్యం, కూరలూ, పప్పులు, సరుకులూ లేవన్న సంగతి ఆవిడకు గుర్తుకొచ్చింది.

పెద్ద కూతురు జీతం అందడాని కింకా పది రోజులు ముందున్నదని గుర్తు కొచ్చింది. చిన్న కూతుర్ని కాలేజీలో చేర్పించడానికి డబ్బు లేదన్న సంగతి గుర్తు కొచ్చింది.

ఇవన్నీ గుర్తుకు రావడంతో ఆవిడ కొక్కసారిగా దుఃఖం ముంచుకు వచ్చింది.

అంతలో—"ఎందు కీ ఏడుపులు? నేను కూడా చచ్చిం తర్వాత ఎలాగూ అవి తప్పవు. అంతవరకూ కాస్త దిగ మింగుకో!" అన్న పెద్ద కూతురు రాధ కంఠం విని వెనక్కి తిరిగిం దావిడ.

రాధ విసురుగా అక్కణ్నించి వెళ్ళి మూలన చిలక్కొయ్యకి తగిలించి ఉన్న గొడుగు తీసుకొని వీథిలోకి నిష్క్ర మించింది, "ఎక్కడికే — ఆదివారం పూట?" అని అడుగుతున్న సుంద రమ్మకి సమాధానం చెప్పకుండా.

సుందరమ్మ అలా వెళుతున్న కూతురి కేసి చూస్తూ వీథి గుమ్మానికి చేరగిల బడింది.

బయట వాన తగ్గింది. పైన ఆకాశం అంతా దట్టంగా మబ్బు పట్టి లోకం మీద నల్లటి దుప్పటీ కప్పుతున్న ట్లుంది.

ఎక్కడో ఓ ఉరుము ఉరిమింది. ఓ మెరుపు మెరిసింది.

అంతలో-"అక్క ఎక్కడి కెళ్ళిందే?" అంటూ వచ్చింది సుజాత.

"ఏమో, తల్లీ! నే నడిగాను. అది సమాధానం చెప్పలేదు" అంది సుందరమ్మ.

"ఒక వేళ డబ్బు పట్టాడానికే నేమో!"

"అంటేపోయినప్పుడల్లా తెచ్చుకోడానికి డబ్బు మార్కెట్లో రాసులు పోసి అమ్మే వస్తువు కాదు."

ఆ పిల్ల కాలి బొటన వేలు వేలి మీద రాస్తూ గోడ కానుకుని నిలబడింది.

"కాలేజీ నాలుగు రోజుల్లో తెరుస్తారు. రేపు డబ్బు కట్టి అడ్మిషన్ ఫారాలు తెచ్చుకోవాలి. నా ఫ్రెండ్సంతా చదువుతున్నారు. నాక్కూడా చదువు కోవాలనుంది."

తనలో తను గొణుక్కుంటూ న్నట్లుగా అంది.

"పెద్ద పిల్ల వయ్యావు. పరిస్థితులు కొస్త అర్థం చేసుకునే ఈడొచ్చింది. అయినా, ఇంకా చెప్పిన మాట వినకుండా మారాం చేస్తే ఎలా? చదువు మీద శ్రద్ధ ఉన్నంత మాత్రాన డబ్బు లేని వాళ్ళకి చదువు ఎలా వస్తుంది?" అని అనునయంగానూ, మృదువు గాను 'నిన్ను చదివించ దలుచుకో లేదు' అన్న భావాన్ని వ్యక్తం చేసింది సుందరమ్మ.

దానితో సుజాతకు దుఃఖంతో కూడిన కోపం ముంచుకు వచ్చింది.

"అయితే, న న్నింక చదువు మానిపించేస్తారా?" 'నన్ను పీక నులిమి చంపేస్తారా?' అన్నట్టుగా భయం భయంగా అడిగింది.

ఆ ప్రశ్నకి మరి సమాధానం చెప్పా లనిపించలేదు సుందరమ్మకి.

"నేను ఎక్కడన్నా ఉద్యోగం చేసి చదువుకుంటాను" అంది సుజాత అభిమానంగా.

సుందరమ్మ కూతురి కేసి విచిత్రంగా చూసింది. ఆమె కెందుకో కాని ఈ పిల్ల భవిష్యత్తులో చాలా కష్టాలు పడు తుందనిపించింది. అభిమానాన్ని, ఆశల్ని చంపుకుని పరిస్థితులు ఆడించినట్లల్లా మర బొమ్మల్లా ఆడలేని మనుషులు, ముఖ్యంగా వాళ్ళు ఆడవాళ్ళయితే, జీవితంలో చాలా కష్టాలపా లవుతారని ఆవిడ అనుభవ పూర్వకంగా తెలుసు కుంది.

అందుకే చదువుకుంటానంటూ మారాం చేస్తున్న కూతురి కేసి. 'పిచ్చి తల్లి' అన్నట్టు చూసింది.

సుజాత మాత్రం కాళ్ళు నేల కేసి బాదుతూ రాగం అందుకుంది. జుట్టు పీక్కుంది. దొడ్లో మాలి వృక్షం దగ్గిర కూర్చుని తల్లినీ, తండ్రినీ, అక్కనీ శాపనార్థాలు పెట్టింది. ఆ తరవాత కాస్సేపటికి దుఃఖం మరిచిపోయింది.

మాలి వృక్షం పక్కన బట్టలుతికే రాతి మీద చేయి గడ్డం కింద పెట్టుకుని పైన మబ్బు విడిన ఆకాశం కేసీ, కింద చిత్తడి చిత్తడిగా ఉన్న నేల కేసీ, మాలి పక్క వర్షంలో స్నానం చేసి తలార బెట్టుకుంటున్నట్లు నిలబడ్డ అరటిచెట్లు కేసీ చూస్తూ, ఆలోచిస్తూ, మధ్య మధ్య నిట్టూరుస్తూ, ఆర్టిస్టు లెవరన్నా చూసి ముచ్చట పడి బొమ్మ గీయ దగ్గ పోజులో కూర్చుంది.

అంతలో ఆమెకి "హాయ్" అన్న కంఠం వినబడింది. తల తిప్పి చూసిన సుజాతతానుకూడా "హాయ్ హాయ్" అంది.

ఆ పక్క వాటాలో ఇంటివా రుంటు న్నారు. వాటా అనడం కన్న అదే ఇల్లనడం సబబు. అది ఒకానొకప్పుడు పెంకు టిల్లు. పుణ్యమూర్తిగారు ఆ పెంకు టింట్లో ఉంటున్నప్పుడే బట్టల కొట్టు తెరిచారు. వ్యాపారం పెరుగుతున్న కొద్దీ, అంతస్తు పెరుగుతున్న కొద్దీ ఆయన ఆ ఇంటిని అనేక రకాల మార్పు చేసి ఇప్పుడు దా న్నో మేడగా చేశారు. ఆ పక్కన చిన్న కారు షెడ్డూ, ఓ స్టోర్ రూమూకూడా కట్టారు. అయితే, ముందు ముచ్చట కోసం కారుషెడ్డు కట్టినా, ఆ తరవాత స్టోర్ రూమునీ, కారుషెడ్డునీ, ఆ పక్క రెండు గదుల్నీ కలిపి ఓ వాటా కింద చేసి అద్దె కివ్వ వచ్చు నన్న ఆలోచన వచ్చిన తరవాత ఆయన మృత్యుంజయరావు గారికి ఆ వాటాని డెబ్బై రూపాయలకి అద్దె కిచ్చారు. అదిప్పుడు వంద రూపా యలయింది. మృత్యుంజయరావుగారు కాళీ చేస్తే అద్దె పెంచి మరొకళ్ళ కివ్వాలన్న ఆలోచనకూడా ఆయన కుంది.



# చెన్నపురి ఆంధ్ర మహాసభ నాటక పోటీలు

చెన్నపురి ఆంధ్ర మహాసభ వారు దసరా ఉత్సవాల సందర్భంగా 1976 సెప్టెంబర్ 25 వ తేది నుండి అక్టోబర్ 1 వ తేది వరకు ఏకాంకిక నాటికల పోటీలు, కవి కళాకారుల సన్మానాలు, సభ్యులకు, సభ్యుల పిల్లలకు చిత్ర వేషధారణ, ఆటల పోటీలు నిర్వహించారు. కోటా సూర్యనారాయణ రావు హాలులో జరిగిన కార్యక్రమాలకు పద్మభూషణ్ డాక్టర్ బి. ఎస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సభకు సినీ దర్శకులు శ్రీ పుల్లయ్య అధ్యక్షత వహించారు. డాక్టర్ బి. ఎస్. రెడ్డికి సన్మానం జరిగింది. అధ్యక్షులు శ్రీ టి. వి. సోమయాజులు స్వాగతం పలికారు. శ్రీయుతులు పాలగుమ్మి పద్మ రాజు, డి. వి. నరసరాజు, ఇంటూరి వెంకటేశ్వర రావు, డాక్టర్ చిట్టూరి సత్యనారాయణ— రెడ్డిగారి గుణగణాలను కొనియాడారు. సభ ఉపాధ్యక్షులు శ్రీ పి. వెంకటస్వామి వందన సమర్పణ చేశారు.

అక్టోబరు 1 వ తేదిన కవి కళాకారుల సన్మానం మద్రాసు న్యాయమూర్తి శ్రీ టి. రామప్రసాదరావు అధ్యక్షతన జరిగింది. డాక్టర్ దాశరథి, సంగీత దర్శకులు శ్రీ సాలూరి రాజేశ్వర రావు, సినీ నటుడు శ్రీ సత్యనారాయణ, శ్రీమతి అనసూయాదేవి, కుమారి సీతాదేవి గారలను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా మాత్యులు శ్రీ మండలి కృష్ణారావు 'మెమెంటో'లనొసగి సన్మానించారు.

శ్రీయుతులు డి. వి. నరసరాజు, డాక్టర్ చల్లా రాధాకృష్ణశర్మ, తాతినేని చలపతిరావు, ఎల్లోరా సన్మానితుల గురించి ప్రసంగించారు. శ్రీ కోట సత్య రంగయ్యశాస్త్రి సన్మానితులను పరిచయం చేశారు. శ్రీ జయదేవు సన్మానితులపై పద్యాలు పాడారు.

డాక్టర్ చిట్టూరి సత్యనారాయణ బహూకరించిన 'ఎవర్ రోలింగ్ సిల్వర్ కప్' ప్రథమ ఉత్తమ నాటిక లక్ష్మీ ఫైన్ ఆర్ట్స్, మద్రాసు వారు ప్రదర్శించిన 'తీర్పు'కు వచ్చింది. రెండవ ఉత్తమ నాటిక నటరాజ ఫైన్ ఆర్ట్స్, మద్రాసు ప్రదర్శించిన 'గులకరాళ్ళు— గులాబి ముళ్ళు' అను నాటికకు వచ్చింది. ప్రథమ ఉత్తమ నటుడు బహుమానం విశ్వం పాత్రధారి ఎన్. సాంబశివరావుకు (నటరాజ ఫైన్ ఆర్ట్స్, మద్రాసు), రెండవ ఉత్తమ నటుడి బహుమానం హరిశ్చంద్ర పాత్రధారి శ్రీకాంత్ (కాన్య కళా మందిర్, మద్రాసు), కన్సొలేషన్ బహుమానం బాబు కుమార్ పాత్ర ధారి హరికృష్ణకు (లక్ష్మీ ఫైన్ ఆర్ట్స్, మద్రాసు) లభించింది.

మొదటి ఉత్తమ నటి బహుమానం సీత పాత్రధారిణి కుమారి వాగ్[illegible] (లక్ష్మీ ఫైన్ ఆర్ట్స్, మద్రాసు), రెండవ ఉత్తమ నటి బహుమానం భాగ్యలక్ష్మి పాత్రధారిణి కుమారి రమకు (సర్వాంధ్ర యువజన సమితి, పెరంబూర్ బారక్స్) లభించింది.

ఈ పోటీలకు డాక్టర్ జి. ఆర్. మూర్తి, శ్రీ ఎస్. వి. రామానుజం శెట్టి, శ్రీమతి ఎ. అనసూయాదేవి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

శ్రీ సి. జి. రంగభాష్యం (విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి, మద్రాసు) బహుమతి ప్రదానం చేశారు. *

---

ప్రస్తుతం అక్కడ ఇంటి వారబ్బాయి రాజా నిలబడి పాలు తాగుతున్నాడు. చల్లటి ముసురులో వేడివేడి పాలు తాగుతున్న గొప్పని కళ్ళతో నింపుకు మరీ తాగుతున్నాడు.

మూడు రోజుల నించీ ఏక టాకీగా ఉన్న ముసురు వల్ల శరీరానికి చలి తగలకుండా అతను ఒంటి మీద రంగు రంగుల ఉన్ని స్వెట్టర్ తొడుక్కున్నాడు. అయితే, అది కేవలం చలి కోసమే గాక అందం కోసం, ఫాషన్ కోసంకూడా తొడిగానని తెలియ జేయడం కోసం కాలరుదగ్గర జిప్‌ని కొంచెం కిందికి లాగి మీదికి లూజ్ చేశాడు.

అతను సుజాతని చూసి — 'అరె... నా కింత దగ్గర్లో మల్లె తీగ, మాలతి లత ఉందని తెలీదే' అని ఆశ్చర్య పోయాడు. తనతో చిన్నప్పట్నించీ కలిసి తిరిగి, కలిసి ఆడుకున్న ఓ అమ్మాయి ఇంత చక్కగా 'నా గాల్ ఫ్రెండ్' అని తను గర్వంగా చెప్పుకోవడానికి వీలుగా ఎదిగినట్లు ఇంత కాలం ఎందుకు తెలియలేదు అని కూడా అతను ఆశ్చర్యపోయాడు.

ఏడాది క్రితం అతనికి పరీక్షల్లో మార్కుల్లా, ప్రోగ్రెస్ రిపోర్టుల్లా, "సరిగ్గా చదవకపోతే ఈ వెధవ ఇండియా లోనే పడేడవ వలసి వస్తుంది. చస్తే అమెరికా వెళ్ళలేవు" అన్న తన తండ్రి గారి తిట్లూ తప్ప మల్లె పూలు, సన్న జాజులు, మాలతీ లతలంటే తెలీదు. ఈ మధ్యన లక్ష రూపాయల ఆస్తి గల తండ్రిగారి ఏకైక సంతానాన్నని అను కోవడం మొదలు పెట్టిన అతను— అందాలను పైట లాగి అల్లరి పెట్టడం, మల్లె పూలను తనివితీరా వాసన చూసి నలిపెయ్యడం, సంపెంగలను రేకులు విరిచెయ్యడం, మాలతీ లతల్ని తెంపెయ్య డం గురించి ఆలోచిస్తున్నాడు.

సుజాతని చూసినప్పుడు కూడా అలా అనుకోవడం వల్ల కలిగిన హాయి చేతనే అతను 'హాయ్' అని విష్ చేశాడు.

"ఏంటోయ్? అలా ఉన్నావు?" అని అడిగాడు.

"నన్ను చదువు మానిపిం చేస్తారట, రాజా?" అంది సుజాత దిగులుగా.

"వాట్? వాట్? వాట్?" అని రాజా ఇప్పుడిప్పుడే చాలా శ్రద్ధగా రేపు అమెరికాలో తెల్ల మొహం వేయ నవసరం లేకుండా నేర్చుకుంటున్న పర భాషలో తన ఆశ్చర్యాన్ని ప్రకటించాడు. అయితే, చల్ల చల్లని ఈ ముసురులో కలిగే ఎంతో వెచ్చని కోరికలని తీయ తీయగా చెప్పుకుని హాయ్ హాయ్‌గా నవ్వుకోవలసిన సమయంలో సంతాపాలూ, సానుభూతులతో ఈ సంభాషణ ప్రారంభమైనందుకు చాలా బాధగా నిస్పృహగా అతను చిరాకు చెందాడు. అయితే, తన చిరాకుని పైకి కనబడ నీయకుండా—"ప్చ్" అని సానుభూతిని ప్రకటించాడు. ఆ తరువాత ఏం చెయ్యాలో తెలియలేదు. మౌనంగా ఉండిపోయాడు.

సుజాత అతన్ని చూసి, "సారీ 'రాజా! . . . నా బాధేదో నన్ను పడనీ. నీ కనవసరంగా చెప్పాను. నువ్వేం చెయ్యగలవు, నేను చదువు మానెయ్యాలనివస్తే. ఎవరైనా కానీ ఏం చేయగలరు? సారీ. . ." అంది.

ఎప్పుడూ చాలా చనువుగా ఉండే తామిద్దరూ ఈ రోజు ఇలా డల్‌గా ఉండ డానికి కారణం నేనే అనుకుని బాధ పడింది సుజాత జాలి హృదయం. అందుకే—"అదేమిటి, రాజా...మా స్నేహాల సరిగ్గా - మాట్లాడడం లేదు" అని అడిగింది.

'నువ్వు నా కంటే కివాళ ఎంతో కొత్తగా ఉన్నావు?' అందా మనుకున్నాడు కానీ, ఏమీ అనలేక నవ్వేశాడు.

"కాలేజీ లైఫ్ బాగుందా?" కాలేజీ కల నించి ఇంకా తేరుకోని సుజాత ఉత్సాహంగా అడిగింది.

కాలేజీ పేరు వినగానే ఆ స్టూడెంట్ హృదయం ఏరు పొంగినట్లు పొంగింది. తను స్నేహితుల్ని రకరకాలుగా పిలవడం కోసం వాడే "జో", "గురు" లాంటి పదాలన్నీ గుర్తుకు వచ్చాయి. తాము లెక్చరర్లని పాఠం చెప్పనివ్వకుండానూ, ఆడపిల్లల్ని అల్లరి పెట్టడానికి చేసే చేష్టలన్నీ గుర్తుకు వచ్చాయి. ఈ మధ్యనే ఓ సారి తాము ఓ అమ్మాయి మీదికి సిగరెట్ విసిరితే, కాళ్ళకు చెప్పు ల్లేని ఆ బీద పిల్ల చూడకుండా దాని తొక్కేసి కెవ్వున అరిస్తే తన స్నేహి



మేలిముసుగు    చిత్రం—ఎల్. అరుణ (కానపూర్)

అంతా నగలబడి నవ్వి నప్పట్ను చరిచి అవని హీరోవిరా అవి మెచ్చుకోలుగా చూసిన సంఘటన గుర్తుకు వచ్చింది.

ఇవన్నీ ఇలా గుర్తుకు రావడంతో, "జీవితాంతం కాలేజీలోనే ఉండిపోవా లనిపిస్తోంది" అన్నాడు రాజా.

"అదేమిటి, రాజా? జీవితాంతం కాలేజీలో ఉండిపోతే ఎలా? పరీక్షలు పాసవ్వా మరి?" అని అడిగింది సుజాత, కళ్ళు చక్రాల్లా తిప్పి.

'పరీక్ష పాసవకుండా నైనా సరే కాలేజీలో ఉండిపోతాను' అని చెబుదా మనుకుని, అంతలో తన తండ్రి 'మరి అమెరికా వెళ్ళవా?' అని గుర్రుమని ప్రశ్నించినట్టు కలిగని ఆ సమాధానాన్ని వెంటనే ఉపసంహరించుకుని పైకి నవ్వేశాడు రాజా.

రాజా నవ్వినందుకు సుజాత కూడా పెదాలు కింద నూతి చప్టా మీద వర్షం చినుకులా ఆడిస్తూ నవ్వేసింది.

ఇద్దరూ అలా కాస్సేపు నవ్వు కున్నారు. అంతలో రాజా హఠాత్తుగా నవ్వు లాపి గంభీరంగా అయిపోయాడు. నవ్వుతున్నప్పుడు సొట్టలు పడుతున్న సుజాత బుగ్గలకేసి చూస్తూ ఉండి పోయాడు.

"అదేమిటి, రాజా, అలా చూస్తూ ఉండిపోయావ్?" అని అడిగింది సుజాత.

"అలా చూస్తూ ఉండిపోవా లని పిస్తోంది, సుజాతా?" అదేదో సినిమాలో అదేదో సీన్లో అదేదో హీరోలా నిట్టూ ర్చాడు రాజా. "సుజాతా! నువ్వెంత అందంగా ఉన్నావో తెలుసా, సుజాతా?" అని మళ్ళీ నిట్టూర్చాడు.

సుజాత ఆశ్చర్యంతో కనురెప్పలు టప టప లాడించ లేదు. దిగులుతో నిట్టూ ర్చింది.

"నా అందం నీ కొచ్చి, నీ డబ్బంతా నా కొచ్చి ఉంటే ఎంత బాగుంటుంది, రాజా!" ఏ శక్తో అనిపించినట్టుగా దిగులుగా, అమాయకంగా అడిగింది.

"అలా అయితే, నా డబ్బంతా నీ కిచ్చేస్తాను. నీ అందం అంతా నా కిచ్చే స్తావా మరి?" అని గడుసుగా, పొగసుగా అడిగాడు రాజా.

సుజాత అందులోని చిదార్థాలకోసం వెతకలేదు గానీ, అదో మోసకారి యువ కుడు మరో అమ్మాయితో అన్న మోస కారి మాట అని పోల్చి రాజా కళ్ళలోకి చురుగ్గా చూసింది.

ఆ తరవాత తనతో చిన్నప్పటినించి కలిసి ఆడుకొన్న గొప్పింటి బిడ్డడని అతణ్ణి క్షమించేసింది. సుజాత నించి తిరుగు సమాధానం ఏదీ రాకపోవడంతో రాజా కొంచెం ధైర్యం పుంజుకొన్నాడు. చేతో సున్నితంగా బొట్టు సరిచేసు కొన్నాడు. "అవును, సుజాతా... నువ్వు చాలా మారిపోయావు ... ఎంతో అందంగా ఉన్నావు ... చూడు—నీ జాకెట్టు నీ శరీరానికి ఎంత బిగుతుగా అతుక్కుపోయిందో! ..."

సుజాత అప్పు డతని కేసి తీక్షణంగా చూసింది.

'అవును. నా జాకెట్లు బిగుసుకు పోయాయి. ఉన్న రెండు ఓణీలూ ఇంట్లో కూడా తొడిగేస్తే చిరిగిపోతా యని చెప్పి వేసుకోవటం లేదు. నేను మీలా ఉన్నింటి బిడ్డను కాను. మా అక్క నెల జీతం మీ నాన్న బట్టల కొట్లో రోజువారీ లాభం అంతకూడా ఉండదు' అని చెబుదా మనుకొంది.

అలా చెబుదా మనుకున్నంతలో ఆమెకు మాటలు రాలేదు. కన్నీళ్ళు వచ్చాయి. ఆమె కన్నీళ్ళు చూసి రాజా ముందు గాబరా పడి, ఆ తరవాత తేరు కొని ముఖానికి నవ్వు పులుముకుని— "అరె ... అదేమిటి, సుజీ ... చదువు మానెయ్య మన్నారని అంతలా ఏడుస్తారా ఎవరన్నా ... "ఛీ ... ఛీ ..." అని ఆమె నుంచి, చూడు—నీకు కాలేజీలో చదువు కయ్యే డబ్బంతా కావాలంటే నే నిస్తాను, అలా ఏడవకు" అన్నాడు.

సుజాత చివాల్న లేచి, కళ్ళు తుడుచు కుని ఇంట్లోకి వేగంగా వచ్చేసింది. వంటింట్లో తల్లి పక్కన గోడకానుకొని కూర్చొంది.

'నాకు చదువుకోడానికి రాజా డబ్బి స్తాట్ట. ప్రతిఫలంగా నేను నా అందం ఇవ్వాలని అడుగుతాడు కాబోలు' అను కొంది మనసులో. ఆమె కెందుకో నవ్వు వచ్చింది.

ఆ రోజంతా అన్నం తినలేదనీ, వంట అయ్యే దారి లేదనీ జ్ఞాపకం రావడంతో నీరసం ఒక్కసారిగా ముంచెత్తినట్లయి వేలిమీదికి అలాగే ఒరిగి పోయింది.

అంతలో అక్కడికి మృత్యుంజయ రావుగారు వచ్చారు—"ఆ కాకరకాయ కూర తినాలనుందే, మనిషీ" అంటూ. పెళ్ళాన్ని పేరు పెట్టి పిలవడానికి ఆయ నకి అభిమానం అడ్డు వస్తుంది. "మనిషీ" అని పిలవడం అలవాటు. అలా పిలవద్దని పెళ్ళయిన కొత్తలో సుందరమ్మ కోరింది. ఆ తరవాత భర్త తనని ఏ పేరుతో పిలిచినా "ఓయ్" అనడం నేర్చుకొంది తప్పనిసరిగా.

ఈ పెద్ద వయసులో వేరే దారిలేక కూతురి సంపాదన మీద కుటుంబ భారాన్ని మోస్తే, తనకంటూ ప్రత్యేకంగా వేరే ఓ లోకం ఏర్పరచుకొని అందులో బ్రతికేస్తున్నాడు గానీ, తన యౌవ్వనంలో స్త్రీ విద్య, స్త్రీ స్వేచ్ఛ లాంటి పదాలు విని 'కలికాలం' అని పెదవి విరిచేవాడు మృత్యుంజయరావు. "న స్త్రీ స్వాతం త్ర్య మర్హతి...అని మన ధర్మశాస్త్రం ఘోషిస్తుంటే ..." అంటూ తరుచూ ఇంట్లో, అప్పుడప్పుడు బయటా ఉప న్యాసా లిస్తూ ఉండేవాడు.

సుందరమ్మ—'ఆ కాకరకాయ కూర తినాలనుందే మనిషి' అన్న భర్త మాట విని— "హయ్యో రాతా!" అని నిట్టూ ర్చింది. "గత జన్మలో చేసుకొన్న పాపాలు ఈ జన్మలో ఇలా కోరికలు రూపంలో మనల్ని పీడిస్తాయి" అంది. "మీ కేమన్నా పిచ్చా? నెల్ళం దవతలకి" అని ఛీత్కరించింది.

"ఆ గాకరకాయ కూర తినాలను కోవడం పిచ్చెక్కిందనడానికి నిదర్శ నమా?" అని మృత్యుంజయరావుగారు ముందు హాస్యం ఆడబోయి, భార్య సరైన మూడ్‌లో లేదనుకుని అపహాస్యం పాలవ కుండా ఉండేందుకై హాస్యమాడే యోచన అంతటితో విరమించారు.

తండ్రి కోరిక విన్న సుజాత— 'హయ్యో! నీ దెంత చిన్న కోరిక!' అని మనసులో అనుకుని ఆశ్చర్య పడింది.

జీవితంలో చిన్న చిన్న కోరికలుకూడా తీరని వాళ్ళని పెద్దగా నిరాశ ఆవరిస్తుం దనీ, ఆ నిరాశే సామాన్యులను ఏ నీచాని కైనా ఉసిగొల్పుతుందనీ ఆమె కనిపిం చింది. అలా నిరాశ ఆవరించినప్పుడు అసామాన్యులు మాత్రం చిన్న చిన్న వాళ్ళే అయినా, పెద్ద పెద్ద వాళ్ళకి వ్యతిరేకంగా ఉద్యమించి అలజడులు చేస్తారనికూడా ఎక్కడో చదివిన గుర్తుంది ఆమెకి. ( పురుషు లందు పుణ్య పురుషులు ఎలా గయితే వేరుగా ఉంటారో, అలాగే పుస్తకాలలో వచ్చి నిజాలు చెప్పే పుస్త కాలు వేరుగా ఉంటాయని ఆమె అనుకుంది. )

సుందరమ్మకి ఆ రోజు వంట చేసే దారి లేదని కట్టుకున్న మొగుడికి ఎలా చెప్పాలో తెలియ లేదు. బాధ పెట్టే నిజం తెలియని మనిషిని ఆ నిజం చెప్పి బాధపెట్టడం ఇష్టంలేక ఆమె క్లుప్తంగా— "ఇంకా వంట చేయలేదు. అప్పు లిండుకున్నాయి. పెద్దది డబ్బు కోసం కాబోలు ఎక్కడికో వెళ్ళింది. ఎవ ర్నడిగి తెస్తుందో మరి" అని మాత్రమే అంది. మృత్యుంజయరావుగారు ఆ మాట విని "హరి" అని పెద్దగానూ, నిర్లిప్తంగానూ నిట్టూర్చి తువ్వాలు భుజం మీద వేసు కుని స్నానాని కని దొడ్లో బావి కేసి కదిలారు. స్నానం తరవాత సంధ్యావందనం చెయ్యడం ఆయన ఇటీవలే నేర్చుకున్న కొత్త విద్య.

అంతా మ్యాన్ పేపరు చదివే వేళ ఆయన తలుపులు బిగించి చక్కగా సంధ్యావందనం చేస్తాడు. రేడియోలో వార్తలు వచ్చే వేళ ఆయన భక్తి పాటల కోసం రేడియో బరాబరా తిప్పేస్తాడు. ప్రతి రోజూ సాయంత్రం వేళల్లో శంకరమఠం దాకా నడుచుకుంటూ వెళ్ళి దేవుడి ముందు లెంపలు వేసుకుని ఓ అరగంట అక్కడ కూర్చుని వస్తాడు.



వాత్సల్యం

ఫొటో—ఎస్. వై. చంద్ర

కంచం గోడకి కొట్టుకుని నేల మీద పడి అపహాస్యంగా చూస్తూండి పోయింది.

రెండు అన్నం మెతుకులు ఆత్మ రక్షణ కోసం అన్నట్టుగా మోడా వెనక దాగున్నాయి.

కంచం విసురుకి టేబిల్ మీద కదిలిన మజ్జిగ గ్లాసు కింద పడి పోకుండా నిలదొక్కుకుంది.

"ఇప్పుడు వరదా తీరిందా? నన్ను విసిగించక అవతలకి వెళ్ళు—నాకు తల నెప్పిగా ఉంది" అని రాధ కసిరింది. ఆమె కళ్ళు కోపం వల్లనో, బాధ వల్లనో ఎర్రగా ఉన్నాయి. [illegible] ఓ క్షణం బిక్కచచ్చి పోయినా, తిరిగి తేరుకుని మెల్లగా గదిలోంచి బయటికి వచ్చేసింది.

కోపం రాధ విసురుగా గడియ బిగించుకుంది.

• • •

ఆ రాత్రి లోకం అదమరిచి బాధ మరిచి నిద్రిస్తున్న వేళ సుందరమ్మ నిద్ర పట్టక పక్క మీద ఆలోచనల భారంతో కళ్ళు తెరిచి చీకట్లోకి చూస్తూండి పోయింది. అర్ధ రాత్రి వేళ ఓ సందేహం ఆమెని వదలకుండా పీడిస్తూంది.

రాధకి అంత డబ్బు . . . అంత తొందరగా. ఎలా, ఎక్కణ్ణించి వచ్చింది? ఇందాకా రాధ బయట నించి రాగానే తను ఆ మాట అడిగింది. "నన్ను విసిగించద్దు. తలనొప్పిగా ఉంది. . . నా గదిలో కెవరూ రాకండి" అని చెప్పి వెళ్ళిపోయింది రాధ. తా నింక ఆ సంగతి పొడిగించ లేదు. ఇప్పుడాలోచిస్తుంటే అంతా అయోమయంగా ఉంది. ఊహ కందకుండా ఉంది.

భర్తని నిద్ర లేపి ఆయనతో ఆలోచన చేసి ఇప్పటి కిప్పుడే ఈ వ్యవహారం ఏదో తేల్చేయాలని ఆమె మనసులో గట్టిగా అనుకుంది.

ఆ ఆలోచన వచ్చిన తరవాత పక్క మీదనించి లేచింది. మృత్యుంజయరావు గారు పడుకునే స్టోర్ రూమ్ కేసి అడుగులు వేసింది.

స్టోర్ రూమ్‌లో మృత్యుంజయరావు గారు నిద్ర పట్టని ఆలోచనలతో సత మతమౌతున్నారు.

కూతురు బయటి కెళ్ళిన రెండు గంటల్లోనే అంత డబ్బు ఎలా తేగలిగిందో ఆయనకి అంతుబట్ట లేదు. అందు గురించి ఆ తరవాత సుందరమ్మ వివరం చెబుతుందని ఆశించాడు కానీ, అలా జరగలేదు.

ఇంత కాలం కూతురు సంపాదన మీదే ఇల్లు గడుస్తున్నా, ఇంటి వ్యవహారాలు మాత్రం ( తను సిగరెట్టుకీ, వక్కపొడికీకూడా కూతురి ముందు చేయి చాచనక్కర లేకుండా ) భార్యే చూస్తున్నది.

అందువల్ల తను ఏ విషయాలూ పట్టించుకోకుండా అంటే పుట్టుపట్టుగా కాలం గడుపు కొస్తున్నాడు. తన కంటూ ప్రత్యేకంగా ఓ లోకం సృష్టించుకున్నాడు. అందులోంచి కాలు బయట పెడితే తిరిగి తన లోకం లోకి రాలేడు.

కాని, ఇలా ఆట్టేకాలం సాగదని, ఏదో ఓ రోజు తన పరువు నడి వీధిలో కెక్కు

తుందనీ ఆయన కెందుకో అనిపించింది.

'ఇలా చూస్తూ కూచోలేను' అనుకొన్నాడాయన. ఇప్పుడే రాధని నిలబెట్టి అడుగుతాను అని మనసులో తీర్మానించుకొన్నాడు.

పక్కమీది నించి లేచి రాధ గదివేపు అడుగులు వేశాడు.

లోపల గదిలో తలుపుగాలికి కిటికీ రెక్కలు కొట్టుకొంటూంటే రాధకి మెలకువ వచ్చింది. లేచి లైటు వేసి, కిటికీ తలుపులు మూసి అలాగే కిటికీలో కూర్చుంది. చుట్టూ చూసింది.

ఇందాకా తను విసిరేసిన కంచం, టేబిల్ మీద మజ్జిగ గ్లాసు, మోడా చాటున రెండు అన్నం కరుళ్ళు, గది అంతా మెతుకులు.

రాధకి మళ్ళా ఆకలి వేసింది.

• • •

తలుపులు తెరిచి స్టోర్ రూమ్‌వేపు రెండడుగులు వేసిన సుందరమ్మ మనసు ఆగమంటే ఆగిపోయింది.

"ఏ భయంకర యథార్థమో, భయంకరం కాకపోయినా మామూలు విషయమో తెలుసుకొని ఏయే మర్యాదలు మంట గలిసి పోయాయో, లేక మంట కలిసి పోలేదో కూడా తెలుసుకొని విచారించి, లేక సంతోషించి ఆ పైన నువ్వేం చేస్తావు? ఇక వెనక్కి నడు — మాట్లాడకుండా పడుకో. ఈ అర్ధరాత్రి నీ భర్తతో చర్చించి నువ్వు సాధించే దేమీ ఉండదు. అతనింకా ఏదో బాధ్యత గుర్తెరిగి ఉన్నాడన్నది కేవలం నీ ఆశ" అని కూడా మనసు ఆదేశిస్తే అలాగే వెనక్కి నడిచి పక్క మీద వాలిపోయింది.

• • •

స్టోర్ రూమ్‌లో పక్క మీదినించి లేచిన మృత్యుంజయరావుగారు రాధ గదివేపు రెండడుగులు వేసి మనసు ఆగమంటే ఆగిపోయాడు.

"నీ కూతురు తప్పు చేస్తే నీ బాధ్యత ఎంత? ఒప్పు చేస్తే నీ పుణ్యం ఎంత? ఆ తప్పొప్పుల వివరాలు తెలుసుకుని ఇప్పుడు కొత్తగా నువ్వేం బరువు బాధ్యతలు మోస్తావు? ఇక చాలు వెనక్కి నడు, వెళ్ళి నీ లోకంలోకి పో — అందులోంచి అడుగు కదపకు" అని మనసు హెచ్చరించడంతో ఆయన మళ్ళీ స్టోర్ రూమ్‌లోకి వచ్చి పక్కమీద పడుకుని, ఇహం మరిచిపోయే ప్రయత్నంతో కళ్ళు మూసుకున్నారు.



ముప్పురు — చిత్రం—శ్రీమతి ఉదయిని ఆగ్రా—1

ఆ గదిలో రాధ గోడ మూల టేబిల్ మీద మజ్జిగ గ్లాసు ఒంపి మీద ఒరిగిపోయింది.
కంచాన్ని ఎత్తి, మోడా పక్క అన్నం గబగబా అన్నం కలుపుకొని నోట్లో బయట తగ్గిపోతున్న వర్షం...
కరుళ్ళు ఏరి కంచంలో వేసుకుని, కుక్కుకుని ఆకలిని చంపుకుని, మంచం కుడవడం ఆరంభించింది,